

నేటి దినపత్రిక
# సూర్య
www.suryatelugudaily.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, మహబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ
శుక్రవారం , 01 డిసెంబర్ 2023



# ఓట్ల ఎన్నికలలో భారీగా ఓటింగ్ నమోదు..

## మైలారం గ్రామంలో స్వల్ప ఉద్రిక్తత...



2 లో..

**రాయపర్తి (మేజర్ న్యూస్ సూర్య)** నవంబర్ 30 గత కొద్ది రోజులుగా సార్వత్రిక ఎన్నికలను నేపథ్యంలో పలు పార్టీల అభ్యర్థుల ప్రచారంతో మండలంలో ఓట్ల కోసం పలు పార్టీలు తీవ్ర ప్రయత్నాలు చేశారు. పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేసిన అభ్యర్థుల లో ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఒకసారి ఎంపి గా గెలిచిన ఎర్రబెల్లి దయాకర్ రావు బి ఆర్ ఎస్ పార్టీ నుండి బరిలో నిలిచారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా హనుమాన్ల ఝాన్సీ రెడ్డి వచ్చినప్పటికీ పౌరసత్వం రాకపోవడంతో ఝాన్సీ రెడ్డి కోడలు మామిడాల యశస్విని రెడ్డి ఎన్నికల బరిలో నిలిచారు. బిజెపి అభ్యర్థిగా లేగ రామ్మోహన్ రెడ్డి ఎన్నికల బరిలో నిలిచి మూడు పార్టీలు రాయపర్తి మండలంలో హెూరాహెూరీగా ప్రచారాన్ని నిర్వహించారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఒక్కసారి ఎంపీగా గెలిచిన ఎర్రబెల్లి దయాకర్ రావు బి ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా మిగిలిన పార్టీకి బలమైన ప్రత్యర్థిగా నిలిచారు. ఈ నేపథ్యంలో నేడు ఎన్నికలు జరిగిన నేపథ్యంలో  మండలంలో ఒక్కచోట మినహాయింపుగా మిగిలిన అన్ని గ్రామాలలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 7 గంటల నుండి ప్రారంభమైన ఓటింగ్ మందకోడిగా ప్రారంభమై మధ్యాహ్నం ఒకటి గంటల వరకు పోలింగ్ బూతుల వద్ద ఓటర్లు బారులుగా క్యూలైన్లో నిలబడ్డారు.

---

## కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకుల మధ్య ఘర్షణ



2 లో..

## రిసెప్షన్ సెంటర్లలో స్వీకరించిన పోలింగ్ సామాగ్రిని పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ప్రావిణ్య

### అధికారి కలెక్టర్ ప్రావిణ్య

**వరంగల్ జిల్లా ప్రతినిధి  నవంబర్ 30 మేజర్ న్యూస్** (సూర్య)ఏనుమాముల మార్కెట్ యార్డ్ లోని రిసెప్షన్ సెంటర్లలో స్వీకరిస్తున్న పోలింగ్ మెటీరియల్ ఈవీఎం వివి ఫ్యాట్ లను అధికారిని కలెక్టర్ పి ప్రావీణ్య పరిశీలించారు.



2 లో..

# ఉద్రిక్త ఎన్నికలు...పలు గ్రామాల్లో ఘర్షణలు







## పట్టణాల్లో పడిపోయిన పోలింగ్ శాతం.

**డోర్నకల్ ప్రతినిధి నవంబర్ 30,మేజర్ న్యూస్ (సూర్య):** డోర్నకల్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ లో ఉదయం 7 గంటల నుండి గ్రామాల్లోని ఓటర్లు పోలింగ్ స్టేషన్ లకు చేరకున్నారు.ఓటర్లు పోలింగ్ బూత్ లలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మున్సిపల్, పట్టణ, ప్రాంతాల్లో మందకొడిగా ప్రారంభమైన పోలింగ్ క్రమంగా ఊపందుకుంది. డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలం ఎల్లంపేట లో ఓటింగ్ సరళిని పరిశీలించడానికి వెళ్లిన కాంగ్రెస్ అభ్యర్థి రాంచందర్ నాయక్ ను అడ్డగించి వ్యక్తిగత డ్రైవర్ పై బి ఆర్ ఎస్ శ్రేణులు దాడి ఘటనతో కొంత ఉద్రిక్తత నెలకొంది.మరిపెడ పట్టణ కేంద్రము లో 219 వ పోలింగ్ బూత్ వద్ద ఒక దశ లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది ఈ క్రమంలో బి ఆర్ ఎస్ కాంగ్రెస్ వర్గాల మధ్య వాగ్వాదంతో పోలీసులు అత్యుత్సాహంచూపించి ఓటు వేయడానికి వెళ్ళిన మాజీ ఎంపీటీసీ గందసిరి అంబరీష ను నెట్టివేశారు. పోలీస్ జులుం నశించాలి అంటూ కాంగ్రెస్ శ్రేణులు నినాదాలు చేశారు.డోర్నకల్ మండలంలోని ఉయ్యాలవాడ గ్రామం కాంగ్రెస్ బీఆర్ఎస్ నాయకుల మధ్య పరస్పర కవ్వింపుతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. మల్లాయికుంట తండా గ్రామాల్లో కాంగ్రెస్ బీఆర్ఎస్ నాయకుల మధ్య ఓటు విషయంలో తలెత్తిన వివాదం పరస్పర దాడులకు దారి తీసింది. ఇరుపార్టీలు బట్టలు చించుకుంటు కొట్టుకున్నారు. సుమారు రెండు గంటల వరకు గ్రామంలో టెన్షన్ వాతావరణం నెలకొంది. గ్రామంలో పోలీసులు చేరుకొని బందోబస్తు నిర్వహించారు. డోర్నకల్ మున్సిపల్ చైర్మన్ వీరన్న సోమ్లతండాకు చెందిన యువకులతో వాగ్వాదం జరిగింది. ఓ సమయంలో చెట్టుకొమ్మ విరిసి దాడికి యత్నించిన విడియో సమాజిక మాధ్యమాల్లో వైరల్ కాగా కురవి మండల కేంద్రము లో నిర్ణీత సమయం చివరిక్షణం వరకు కొనసాగగా చెదురు మదురు సంఘటనలమినహాప్రశాంతంగాకొనసాగింది.పోలింగ్ సరళి కొనసాగిందిలా..తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ శాతం లో భాగంగా ఉదయం 7 గంటల నుండి మొదలైన పోలింగ్ ప్రక్రియ 9గంటల వరకు డోర్నకల్ నియోజకవర్గం లో 10.65శాతం ,11గంటల ఉదయం వరకు 29.37శాతంమధ్యాహ్నం 1గంట వరకు 49.29శాతం,మధ్యాహ్నం 3గంట వరకు 67.67శాతం, సాయంత్రం 5గంటల వరకు 79.32శాతం నమోదయింది.

# ఓట్ల ఎన్నికలలో భారీగా ఓటింగ్ నమోదు..

క్రమక్రమంగా సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ బూతుల వద్ద ఓటర్లు బార్లు తీరి తమకు నచ్చిన అభ్యర్థులకు ఓటింగ్ వేశారు. ఉదయం ఏడు నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మాత్రమే పోలింగ్ సమయం ఉన్నప్పటికీ పలు కేంద్రాలలో సమయం దాటిపోయినప్పటికీ కేంద్రాలలో ఓటర్లు ఉండడంతో వారిని అనుమతించి సమయం దాటినప్పటికీ పోలింగ్ అధికారులు నిర్వహించారు రాయపర్తి మండలంలోని పలు గ్రామాలలో ఉన్న ఓటర్లు వృత్తిరీత్యా పట్టణాలలో ఉన్నప్పటికీ ఓటు కోసం పట్టణాల నుండి గ్రామాలకు తరలివచ్చారు ఈ నేపథ్యంలో ఓటరు తమ ఓటును నమోదు చేసుకోవడానికి ఆసక్తి చూపించినట్లు తెలుస్తుంది రాయపర్తి మండలం లోని రాయపర్తి పెరకవేడు మైలారం తో పాటు పలు గ్రామాలలో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు పోలింగ్ సరళిని పరిశీలిస్తూ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు ఈ క్రమంలో మైలారం గ్రామంలో సల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది కాంగ్రెస్ బిఆర్ఎస్ వర్గీల వద్ద వివాదం చోటుచేసుకుంది పోలీసులు వివాదాన్ని సద్దుమణి గెల ప్రయత్నించారు కానీ వివాదం సద్దుమనగకపోవడంతో పోలీసులు లాటి చార్జి చేయడం తప్పలేదు. అనంతరం పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బంది కలగకుండా పోలీసులు బందోబస్తును నిర్వహించి పోలింగ్ నిర్వహించారు.మండల కేంద్రం తో పాటు ఆయా గ్రామాలల్లో ఉదయం ఏడు గంటలకు ప్రారంభం కావాల్సిన ఓటింగు ఈవీఎం మోరాయించడంతో ఓటింగ్ ప్రారంభం కాలేదు పోలింగ్ బూత్ వద్ద ఓటర్లు భారీ సంఖ్యలో క్యూ లైన్ లో నిలబడి ఉన్నప్పటికీ గంట గడిచినా కూడా పోలింగ్ ప్రారంభం కాలేదు గంట అనంతరం అధికారులు ఈవీఎంలను సరిచేసి పోలింగ్ను ప్రారంభించారు. దీంతో భారీ సంఖ్యలో భారులు తీరిన ఓటర్లు ఊపిరి పీల్చుకున్నారు. రాయపర్తి మండల కేంద్రంలో 6026 మంది ఓటర్లు ఉండగా 5385 మంది ఓటింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు 89% పోలింగ్ నమోదైనట్లు వెల్లడించారు .దీంతోపాటు కొత్తూరులో మొత్తం 2,053 ఓట్లు ఉండగా 1824 ఓట్లు పోలైనట్లు తెలిపారు. గన్నారం గ్రామంలో ఒక వెయ్యి 150 ఓట్లకు గాను 1094 ఓట్లు పోలయ్యాయి.మండలంలోని అన్ని గ్రామాలలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది పూర్తిస్థాయిలో గ్రామంలో ఎంత శాతం ఓటింగ్ పూర్తయిందో వివరాలు అధికారులు తెలియజేయాల్సి ఉంది. రాయపర్తి మండలంలో ముఖ్యంగా బిఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్థుల మధ్య పోటీ ఉండన్నట్లు ఓటింగ్ సరళిలో తెలుస్తుంది.. డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాలను వెల్లడిస్తు ఉండడంతో అందరిలో ఏ పార్టీకి ఎంత మెజార్టీలో వస్తుందో ఎవరు గెలుస్తారో అని ప్రతి ఒక్కరు ఎదురుచూస్తూ ఉన్నారు. ముఖ్యంగా ఆరుసార్లు ఎమ్మెల్యే ఒక్కసారి ఎంపీగా గెలిచి పాలకుర్తి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచి బిఆర్ఎస్ పార్టీ మంత్రిగా పనిచేసిన ఎర్రబెల్లి దయాకర్ రావు ఎనిమిదవ సారి ఎన్నికలలో ఎంత మెజార్టీని సాధిస్తారో అని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

### నూతన ఓటరు మనోగతం..



ప్రజాస్వామ్యం కల్పించిన ఓటు హక్కు ద్వారా మొదటిసారి ఓటు ను వినియోగించు కున్నందుకు ఆనందంగా ఉంది. బాధ్యత తో ఓటు వేసి నిస్వార్ధ సేవ చేసే ప్రజాప్రతినిధిని ఎన్నుకోవడం గొప్ప అవకాశం. అందులో భాగస్వామిని అయినందుకు సంతోషం గా ఉంది.

**ముదిగిరి సంకల్ప..**
**బేరువాడ..**
**కేసముద్రం మండలం..**

## కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకుల మధ్య ఘర్షణ

**ఎమ్మెల్యే గండ్రను బూతులోకి వెళ్లకుండా కాంగ్రెస్ నేతలు అడ్డుకునే ప్రయత్నం**

**రెండు పార్టీల నాయకుల తోపులాట**

**ఇరు వర్గాలను చెదరగొట్టిన పోలీసులు**

గణపురం, నవంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: ఎన్నికల సందర్భంగా గురువారం మధ్యాహ్నం కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఎన్నికల సర్వేలను పరిశీలించేందుకు భూపాలపల్లి ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి ఎన్నికల సర్వేలను పరిశీలించేందుకు మండల కేంద్రంలోని బూతుల్లోకి వెళ్తున్న క్రమంలో ఆయన వెంట టిఆర్ఎస్ నాయకులు వెళ్తున్నారని కాంగ్రెస్ నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో రెండు వర్గాల మధ్య కొద్దిసేపు ఘర్షణ తలెత్తింది ఇరు పార్టీల నాయకులు ఒకరినొకరుతోసుకున్నారు. ఎలక్షన్ కమిషన్ నిబంధనలను అతిక్రమించి ఎమ్మెల్యే లోపలికి వెళ్లడం సరైనది కాదని కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో బిఆర్ఎస్ నాయకులు పోలింగ్ కేంద్రాల వద్ద మోహరించడంతో కొద్దిసేపు గందరగోళం ఏర్పడింది ఇరు వర్గాలకు నచ్చజెప్పి పోలీసులు చెదరగొట్టారు.



## రిసెప్షన్ సెంటర్లలో స్వీకరించిన పోలింగ్ సామాగ్రిని పరిశీలించిన జిల్లా ఎన్నికలు



ఈ సందర్భంగా కలెక్టర్ ఏనుమాముల మార్కెట్ యార్డ్ లోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాలకు సంబంధించిన వేరువేరుగా ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్లలో స్వీకరిస్తున్న పోలింగ్ సామాగ్రి అయిన ఈవీఎంలు వివి ప్యాట్ లను పరిశీలించి ఎన్నికల సంఘం నిబంధనల మేరకుధృవీకరణతో నిర్దేశించిన సర్టిఫికెట్లతో ఏర్పాటు చేసిన 17 కౌంటర్లలో సమర్పించాలన్నారు. వరంగల్ తూర్పు వర్ధన్నపేట నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలు పోలింగ్ సామాగ్రి రిసెప్షన్లో స్వీకరించిన తదుపరి మార్కెట్ యార్డ్ లోని ఆయా గోడౌన్లలో తగిన పోలీసు భద్రత మధ్య భద్రపరిచి సీల్ వేయడం జరుగుతుందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.అదేవిధంగా నర్సంపేట నియోజకవర్గానికి సంబంధించిన ఏం లు నర్సంపేట మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన సెంటర్లలో స్వీకరించడం జరుగుతుందని అది పూర్తయిన తదుపరి సీల్ వేసి తగిన పోలీస్ భద్రత మధ్య ఏనుమాముల మార్కెట్ యార్డ్ లోని గోడంకు తరలించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు వర్ధన్నపేట రిటర్నింగ్ అధికారులు షేక్ రిజ్వాన్ భాషా అశ్విని తానాజీ వాకడే రోలు మహమ్మద్ ఇక్బాల్ విజయ్ కుమార్, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న పలువురు

**మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య):**
మహబూబాబాద్ లో జిల్లాలో పలువురు అధికారులు, ఎమ్మెల్యే అభ్యర్థులు ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కు ను వినియోగించుకున్నారు. జిల్లా కేంద్రంలో కలెక్టర్ శశాంక, ఎంపీ కవిత, జిల్లా ఎస్పీ ఎస్పీ డా సంగ్రామ్ సింగి జీ పాటిల్, ఎంపీ మలోత్ కవిత, కురవి మండంలో పెద్దతండాలో మంత్రి సత్యవతి రాథోడ్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్ నాయక్, కాంగ్రెస్ అభ్యర్థి మురళి నాయక్, బిజెపి అభ్యర్థి హుస్సేన్ నాయక్, చిన్నగూడూరు మండలంలో ఉగ్గంపల్లిలో డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్, మరిపెడ మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ అభ్యర్థి జాటోత్ రాంచంద్రు నాయక్,తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



ఎమ్మెల్యే రెడ్యానాయక్



మంత్రి సత్యవతి రాథోడ్




ఎంపీ కవిత



మహబూబాబాద్ లో ఎమ్మెల్యే భానోత్ శంకర్ నాయక్ దంపతులు



కాంగ్రెస్ అభ్యర్థి మురళి నాయక్



కాంగ్రెస్ అభ్యర్థి రాంచంద్రు నాయక్



ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు దంపతులు



ఓటు హక్కు కోసం లైన్లో నిలబడిన ఎస్పీ



బీజేపీ అభ్యర్థి హుస్సేన్ నాయక్ కుటుంబ సభ్యులు




జిల్లా కలెక్టర్ శశాంక



జనగామ పట్టణం ప్రిస్టన్ కాలేజీలో ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య దంపతులు



నర్సంపేట నియోజకవర్గం లో ఓట్లు వేసిన ఎమ్మెల్యే అభ్యర్థులు.... నల్లబెల్లి లో ఓటు వేసిన బిఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి




అమీనాబాద్ లో ఓటు వేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి




నల్లబెల్లి లో ఓటు వేసిన  బిఎస్పి అభ్యర్థి గుండాల మదన్ కుమార్



నర్సంపేట లో ఓటు వేసిన పెద్దారపు రమేష్



లింగగిరి లో ఓటు వేసిన స్వాతంత్ర అభ్యర్థి బానోత్ ప్రేమ్ కుమార్



వడ్డేపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్



హన్మకొండ:కాజీపేటలోని బిషప్ బిరిటా హై స్కూల్  లో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే అరూరి రమేష్...



పర్వతగిరి మండల కేంద్రము లోని హైస్కూల్లో  ఓటు హక్కును వినియోగించుకున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు , వారి సతీమణి ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు



వర్ధన్నపేట మున్సిపాలిటీ కేంద్రంలోనీ పుస్కోస్ స్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్న వర్ధన్నపేట భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండేటి శ్రీధర్... కుంటుంబ సభ్యులు

## ఓటు హక్కును వినియోగించుకున్న నూటరెండు సంవత్సరాలున్న వృద్ధురాలు



పర్వతగిరి.నవంబర్30(మేజర్ న్యూస్ సూర్య-
పర్వతగిరి మండలంలో ఏనుగల్ గ్రామానికి చెందిన 102 సంవత్సరాల వయసున్న దొబ్బెట నరసమ్మ మరియు 95 సంవత్సరాలు వయసున్న మాసాని కొమ్మాలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు వారికి సహకరించిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు

## మండలంలో89.79 పోలింగ్



**పర్వతగిరి.ప్రతినిధి నవంబర్30(మేజర్ న్యూస్ సూర్య)బీ-**
పర్వతగిరి మండలంలోని 19 (పాత జీపీలు) గ్రామాల్లోనీ 45 పోలింగ్ కేంద్రాల్లో 37వేల 537 ఓట్లు ఉండగా... గురువారం జరిగిన ఎలక్షన్ లో 33 వేల 708 ఓట్లు పోలయ్యాయి. 89.79 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.





## ఓటు హక్కును వినియోగించుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షులు వేం నరేందర్ రెడ్డి...



కేసముద్రం,నవంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్ర శాసనసభ ఎన్నికలు గురువారం నిర్వహించిన నేపథ్యంలో టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, మహబూబాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి తన స్వగ్రామమైన కేసముద్రం మండలంలోని అర్పనపల్లి గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు ఓటును విధిగా ఉపయోగించుకోవాలని తెలిపారు. ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రజలతో పాటు ముఖ్యంగా యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## అయోధ్య పురం లోని పోలింగ్ బూత్ లను పరిశీలించిన మంత్రి సత్యవతి రాథోడ్



గూడూరు నవంబర్ 30 మేజర్ న్యూస్( సూర్య ): గురువారం రోజున ఎన్నికల పోలింగ్ సందర్భంగా మండలంలోని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి సొంత గ్రామం అయిన అయోధ్య పురం గ్రామానికి గిరిజన సంక్షేమశాఖ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్ గ్రామంలోకి రాగానే బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డివారిని సాధరంగా ఆహ్వానించి సత్యవతి రాథోడ్ తో అయోధ్య పురం గ్రామంలోని పోలింగ్ బూత్ లను పరిశీలించారు ఈ కార్యక్రమంలో వారితోపాటు
, గ్రామ సర్పంచ్ గుగులోతు తులసి రామ్ , గ్రామ పార్టీ అధ్యక్షులు సుధాకర్.కార్యదర్శి అనపురపు యాకయ్య, నలమాస యాకయ్య, అనపురపు సుధాకర్, వంగపండ్ల మల్లేష్, అనపురపు శ్రీనివాస్ బొద్దుల ఆనంద్, కాల్సని శ్రీనివాస్, మొగులగాని బిక్షపతి, బొద్దుల గణేష్ , వేముల సతీష్,బత్తుల ఐలయ్య, రాంమడుగు హైగ్రీవా చారి, వేముల రవీందర్, జీవన్, సురేష్, శ్రీకాంత్, ప్రశాంత్, సాగర్, మరియు తదితరులు కార్యకర్తలు పాలొగొన్నారు..



## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన రేవూరి




సంగెం: నవంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య): గురువారం అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి.పరకాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి మండలంలోని లోహిత,సంగెం, కుంటపల్లి,కాపుల కనపర్తి గ్రామాల్లో పోలింగ్ జరుగుతున్న కేంద్రాలను సందర్శించారు. అనంతరం కార్యకర్తలను కలిసి పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. రేవూరి వెంట కాపుల కనపర్తి ఉప సర్పంచ్ సదిరం సారంగం, నాయకులు, సమ్మయ్య, సంజీవ్, వార్డు సభ్యులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఇన గాలజి



సంగెం: నవంబర్ 30,మేజర్ న్యూస్ (సూర్య): గురువారం అసెంబ్లీ ఎన్నికలు జరిగిన 17వ డివిజన్ పోలింగ్ కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ ఇంఛార్జి ఇనగాల వెంకటరామిరెడ్డి సందర్శించారు. కార్యకర్తలను కలిసిన అనంతరం పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు.కార్యకర్తలతో కలిసి ఓటు వేసిన వేలును చూపుతూ విజయ సంకేతమిచ్చారు.

## పేట లో 83% పోలింగ్



నర్సంపేట ప్రతినిధి : మేజర్ న్యూస్ (సూర్య ):
నర్సంపేట నియోజకవర్గంలో సాయంత్రం 5:00 గంటల వరకు 83% పోలింగ్ అయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.